

https://epaper.agranetha.com

RNI NO : TELTEL/2015/66279

# అగ్రనేత

తెలుగు దినపత్రిక

Telugu Daily

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ సంపుటి : 09 సంచిక : 172 జిలు : 4 వెల: రూ : 2 బుధవారం, 28 ఆగస్టు 2024

## సివిల్స్ అభ్యర్థులారా అన్నగా నేను అండగా ఉంటా : సీఎం రేవంత్ రెడ్డి



అగ్రనేత న్యూస్ ప్రతినిధి :హైదరాబాద్:ఆగస్టు 27 :రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నా రు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ. ముప్పై వేల ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేశామని, ఇంకో ముపై ఐదు వేల ఉ ద్యోగాలు భర్తీ చేయబోతున్నామని ఆయన తెలిపారు. ఉ ద్యోగ నియామకాల కోసం చిత్త శుద్ధి తో పని చేస్తున్నామని, ఆయన అన్నారు. సివిల్స్ విద్యార్థులకు అత్మస్థైర్యం ఇవ్వడం కోసం మా ప్రయత్నమన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కొందరికి లక్ష చిన్నది కావచ్చు.. కొంద రికి లక్ష ఎక్కువ కావచ్చు అని, కానీ మేము మీకు అండగా ఉన్నాం అని చెప్పడం కోసం మా ఆలోచన అని ఆయన వ్యాఖ్యానించారు. మీరు మా కుటుంబ సభ్యు లు అని చెప్పే ప్రయత్నం మాది అని, చాలా కాలం సచివాలయం లేదని, సచివాలయం వచ్చాకా.. ఎవరికి అనుమతి లేద న్నారు. అలాంటి పరిస్థితి నుండి ఇది ప్రజలది అని నమ్మకం కలిగించే ప్రయ త్నం చేశామని ఆయన తెలిపారు. అందుకే మిమ్మల్ని కూడా ఇక్కడికే రప్పించామని, ఇంటర్వ్యూలలో కూడా ఐఏఎస్ కి సెలక్ట్ అవ్వాల న్నారు సీఎం రేవంత్ రెడ్డి. అంతేకాకుండా..మన పిల్లలు ఎందుకు ఐఏఎస్ లుగా ఎందుకు ఎంపిక కాకూడదు అని మేము ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నాం. పరీక్షల మీద దృష్టి పెట్టండి. తెలంగాణలో విద్య సర్టిఫికెట్ కోర్సులకు పరిమితం అవుతుంది. పరిశ్రమలు పెట్టడానికి వచ్చే వాళ్లంతా .. వృత్తి నైపుణ్యం కలిగిన వాళ్ళ కోసం వెతుకు తున్నారు.విద్యార్థులకు.. కంపనీలకు గ్యాప్ కనిపి స్తుంది. అందుకే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు. వచ్చే ఏడాది నుండి స్పోర్ట్స్ యూనివర్సిటీ. గచ్చిబౌలి స్పోర్ట్ విలేజ్ పదేళ్లుగా నిరుపయోగంగా మారింది. ప్రతి నియోజక వర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్. ఈ ఏడాది బడ్జెట్ లో ఐదు వేల కోట్లు పెట్టాం.. 100 నియోజక వర్గాల్లో కట్టబోతున్నం. పది పదిహే ను రోజుల్లో %జఎ% ల నియా మకం. గతంలో పరీక్షలు పెట్టాలి అని ఆందోళన జరిగేది. ఇప్పుడు మేము పరీక్ష పెడుతుంటే..కొందరు వద్దు అని ఆందోళన చేయిస్తున్నారు. కొందరు ఉద్దేశ పూర్వకంగా రెచ్చగొట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారు. గతంలో ఇలాగే రెచ్చగొట్టి విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకు న్నారు. వాళ్ళ త్యాగం మీద రాజకీయం చేశారు. వాళ్ళ ఉద్యోగాలు పోగానే మళ్ళీ విద్యార్థుల రెచ్చగొడు తున్నారు. విద్యార్థులు ఎందు కు.. బావ బమ్మార్ధు లు దుక్కలెక్క ఉన్నారు. మీరు దీక్షలు చేయండి వాళ్లు వీళ్ల చేసే విద్యార్థు లు కుట్రలకు లొంగకండి. సివిల్స్ ఇంటర్వ్యూలకు కూడా ఆర్థిక సాయం చేస్తాం. మా ప్రాధాన్యత రైతు లు. విశ్వ విద్యాలయం ఉద్యోగాలు. గత పాలకు లకు ప్రాధాన్యత ఇది కాదు.. భవనాలు%ఞ %ఆస్తులు వారి ప్రాధాన్యత. నల్గొండ జిల్లాలో ఎస్సైల ఎంపిక ఎక్కువ ఉంటుంది. 30 ఏండ్లు నుండి అక్కడ పోటీ ఎక్కువ. ప్రతి గ్రామం లో పోటీ పెరిగి %బ×% లు అవుతున్నారు. సివిల్స్ కూడా అలాగే పోటీ పడాలి.మెయిన్స్ కి వెళ్ళాలి.. మీకు ఏ సమస్య వస్తే.. మీకు అన్నగా నేను అండగా ఉంట' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## తీహార్ జైలు నుంచి కవిత విడుదల..



అగ్రనేత న్యూస్ : సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఎమ్మెల్సీ కవిత తిహార్ జైలు నుంచి విడుదలయ్యారు. ట్రయల్ కోర్టు నుంచి రిలీజ్ ఆర్డర్స్ అనంతరం కవిత జైలు నుంచి బయటకు వచ్చారు.. కవిత భర్త అనిల్ కుమార్, ఎంపీ వద్దిరాజు పది లక్షల రూపాయల ష్యూరిటీ బాండ్లను సమర్పించారు. అయితే.. రిలీజ్ ఆర్డర్స్ అందినప్పటికీ.. తీహార్ జైలు నుంచి కవితను విడుదల చేయడానికి కొన్ని గంటల ప్రాసెస్ కొనసాగింది. సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో కేటీఆర్, హారీష్ రావు సహా పలువురు ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నేతలు తిహార్ జైలు వద్దకు చేరుకున్నారు. కవిత జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆమెకు ఘన స్వాగతం పలికారు. బాణసంచా కాల్చి ఆమెకు స్వాగతం పలికారు.. బయటకు వచ్చిన తర్వాత కొడుకును హత్తుకొని భావోద్వేగానికి గురయ్యారు.. కుమారుడితోపాటు భర్త, సోదరుడు కేటీఆర్‌కు ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ఓపెన్ టాప్ కారులో కవిత కార్యకర్తలకు అభివాదం చేశారు. తన కోసం వచ్చిన కార్యకర్తలు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. తాను కేసీఆర్ బిడ్డను, తప్పు చేసే ప్రసక్తే లేదన్నారు. అనవసరంగా నన్ను జగమొండిగా మార్చారు.. 18ఏళ్ల రాజకీయంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశాను.. తనను ఇబ్బందిపెట్టినందుకు మూల్యం చెల్లించుకుంటారంటూ కవిత పేర్కొన్నారు. కాగా.. ఈ రాత్రికి కవిత, కేటీఆర్, హరీశ్ రావు ఢిల్లీలోనే ఉండనున్నారు. రేపు మధ్యాహ్నం రెండు గంటలకు ఢిల్లీలో బయలుదేరి హైదరాబాద్ చేరుకుంటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బుధవారం ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు సమాచారం. కాగా.. మంగళవారం కవిత బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. బెయి-ల్ ఇవ్వకూడదని సీబీఐ, ఈడీ తరపు న్యాయవాదులు.. బెయిల్‌కు అర్హత ఉందంటూ ఎమ్మెల్సీ కవిత తరపు లాయర్లు వాదించారు. కవితకు బెయిల్ రావడానికి కారణం.. ఆమె తరపున ముకుల్ రోహత్గీ వినిపించిన వాదనలే. ఢిల్లీ లిక్కర్ కేసులో విచారణ పూర్తవడమే కాదు.. ఈడీ, సీబీఐ ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేశాయన్నారు రోహత్గీ. అందుకే, సహ నిందితుడుగా ఉన్న మనీష్ సిసోడియాకు బెయిల్ వచ్చిందని గుర్తు చేశారు. సిసోడియాకు ఇచ్చిన బెయిల్ షరతులే కవితకు కూడా వర్తిస్తాయని వాదించారు. అయితే ఈడీ మాత్రం కవితకు బెయి-ల్ ఇవ్వొద్దంటూ గట్టిగా వాదించింది. కవిత ఫోన్‌లలో డేటా ఉద్దేశపూర్వకంగా డిలీట్ చేశారని కోర్టుకు తెలిపింది. ఫోన్‌లో డేటా డిలీట్ చేయడం సహజమే కదా అని సుప్రీం కోర్టు ప్రశ్నించడంతో.. డిలీట్ చేయడం వేరు, ఫోన్‌ను కావాలని ఫార్మాట్ చేయడం వేరు అని చెప్పుకొచ్చారు ఈడీ తరపు న్యాయవాది ఎస్వీ రాజు. పైగా విచారణకు కవిత అస్సలు సహకరించడం లేదన్నారు. సాక్షులను కవిత బెదిరించారని కూడా వాదించారు. అయితే.. ఎమ్మెల్సీ కవిత సాక్షులను బెదిరించినట్లు ఈడీ ఆరోపిస్తున్నప్పటికీ.. ఎక్కడా కేసు నమోదు కాలేదని ముకుల్ రోహత్గీ వాదించారు.

## రాష్ట్రంలో ఆరు రోజుల పాటు వర్షాలు..!

హైదరాబాద్, అగ్రనేత న్యూస్ : తెలంగాణలో గత కొన్ని రోజులుగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురు-స్తున్నాయి. ఇప్పట్లో వర్షాలు తెలంగాణను వీడేలా కనిపించటం లేదు. రాష్ట్రంలో మరో ఆరు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. తెలంగాణ వ్యాప్తంగా బుధవారం నుంచి భారీ వర్షాలు కురుస్తా-యన్నారు. తూర్పు మధ్య పరిసర ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని.. దీని ప్రభావంతో వర్షాలు కురుస్తాయని చెప్పారు. మంగళవారం నుంచి బుధవారం వరకు మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జగిత్యాల, ములుగు, ఆదిలాబాద్, కొమరంభీం-ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలోభారీ వర్షాలకు అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఇక మిగిలిన జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలకు అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. బుధవారం నుంచి గురువారం వరకు జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, భద్రాద్రి-కొత్తగూడెం, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ మేరకు ఆయా జిల్లా అధికారులను అప్రమత్తం చేశారు. భారీ వర్షాలతో పాటు ఈదురు గాలులు కూడా వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. గంటకు 30 కిలోమీటర్ల నుంచి 40కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయన్నారు. ఉరుములు, మెరుపులతో పాటు పలు చోట్ల పిడుగులు కూడా పడే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా పొలం పనులకు వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలన్నారు. చెట్ల కింద ఉండకూడదని హెచ్చరించారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప వర్షం కురిసే సమయంలో బయటకు వెళ్లకూడదని సూచించారు.



## ఆక్రమిస్తే తిరిగి ఇచ్చేయండి.. ఏపీలో 'హైడ్రా' ప్రకంపనలు.




హైదరాబాద్‌లో హైడ్రా హడలెత్తిస్తోంది.. అక్రమ కట్టడాల అంతుచూస్తోంది.. సామాన్యుడైనా, వీఐపీ అయినా%ఞ% అందరికి ఒకే రూల్ అంటూ దూసుకెళ్తోంది.. ప్రజాప్రతినిధులైనా, రాజకీయ ప్రముఖులైనా, సెలబ్రిటీలైనా.. ఆక్రమణలు అని తేలితే నేలమట్టం చేసుడే.. ఇలా హైడ్రా.. హైదరాబాద్ డిజాస్టర్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ సంచలనంగా మారింది.. ఈ హైడ్రా ప్రకంపనలు ఆంధ్రప్రదేశ్‌లో కూడా షేక్ చేస్తున్నాయి%ఞ% ప్రభుత్వ భూములు, పార్క్ స్థలాలు.. ఏవైనా కావొచ్చు.. ఆక్రమిస్తే తిరిగి ఇచ్చేయండి. లేదంటే అక్రమార్కులపై ఉక్కుపాదం మోపుతామని ఏపీలోని చంద్రబాబు ప్రభుత్వం వార్నింగ్ ఇస్తోంది. మున్సిపాలిటీల్లో ఆక్రమణకు గురైన భూములను స్వచ్ఛంధంగా ఇచ్చేయాలని మునిసిపల్ శాఖమంత్రి నారాయణ హెచ్చరించారు. లేదంటే ప్రభుత్వమే లాక్కుంటుందని స్పష్టం చేశారు. విశాఖ కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ నిర్వహణ, సాలీడ్ వెస్ట్ మేనేజిమెంట్ ప్లాంట్ పనితీరు పరిశీలించిన నారాయణ.. గత ఐదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని ఆరోపించారు. ప్రధానంగా మున్సిపల్ శాఖ అస్తవ్యస్తంగా మారిందని మండిపడ్డారు. మరోవైపు టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కూడా ఆక్రమణలపై స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఆక్రమణదారులు కబ్జా చేసిన చేసిన స్థలాలు తిరిగి ఇవ్వకుంటే.. హైడ్రా తరహా చర్యలు తప్పవంటూ హెచ్చరించారు. పార్కులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు.. అక్రమార్కులు దారికి రాకుంటే హైడ్రా తరహా యాక్షన్ తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు కాగా.. హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలతో ప్రకంపనలు పుట్టిస్తోంది. అటు ఏపీలోనూ ఇదే సీన్ రిపీట్ అవుతుందని అక్కడి ప్రభుత్వం హెచ్చరికలు జారీచేస్తోంది. ఆక్రమణల్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని.. అక్రమార్కులు ముందే మేల్కొని ఆక్రమించిన స్థలాలను తిరిగి ఇచ్చేయాలని సూచిస్తోంది. ఈ హెచ్చరికలతో ఆక్రమణదారులు దారికొస్తారా? లేదంటే బుల్డోజర్ల దాకా పరిస్థితి తెచ్చుకుంటారా అనేది చూడాల్సి ఉంది.. ఏదిఏమైనప్పటికీ.. హైడ్రా తెలంగాణలోనే కాదు.. ఏపీలో కూడా చర్చనీయాంశంగా మారడం గమనార్హం.

# సూర్యనగర్ కాలనీ లో విస్తృతం గా పర్యటించిన రజిత పరమేశ్వర్ రెడ్డి





-అభివృద్ధి పనులతో కాలనీలలో సమస్యల పరిష్కారం
-ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్, ఆగస్టు 27 (అగ్రనేత ):అభివృద్ధి పనులతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని సూర్యనగర్ కాలనీలలో సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. మంగళవారం ఉప్పల్ డివిజన్లోని సూర్య నగర్ కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కాలనీ లో పర్యటించి రజిత పరమేశ్వర్ రెడ్డి సమస్యలు తెలుసుకున్నారు.సూర్య నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్నా ప్రధాన సమస్యలు తీసుకువచ్చారు. కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని రజిత పరమేశ్వర్ రెడ్డి ని కోరారు. దీంతోపాటు డ్రైనేజీ సమస్య కూడా తీవ్రంగా ఉందనే విషయాన్ని రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి వివరించారు. సూర్య నగర్ కాలనీలో సిసి రోడ్డు తో పాటు డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ రజిత పరమేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సూర్య నగర్ కాలనీలో సిసి రోడ్డు తోపాటు, డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ,ఈ. ఈ. నాగేందర్ ,వాటర్ వర్క్స్ అధికారి రవీందర్ రెడ్డి ,జెట్ట సుధాకర్ ,ప్రసాద్ ,శామీర్పేట్ రాకేష్ రెడ్డి ,దేవి రెడ్డి ,వెంకటేశ్వర్లు ,బూత్కూరి రాజ గౌడ్ ,సాంబశివరావు ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,కంచెమీద సీను ,దీక్షిత్ ,హరి నారాయణ ,పికే రావు ,శ్రీనివాస్ రెడ్డి ,కృష్ణ రెడ్డి ,కుమారస్వామి ,ప్రొఫెసర్ సీతారామారావు ,ఉస్సనా ,దేవసాయమ్ పాల్గొన్నారు

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ కన్వీనర్ గా అరటికాయల వంశీకృష్ణ ముదిరాజ్



ఉప్పల్, ఆగస్టు 27( అగ్రనేత ): భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ మాజీ కన్వీనర్ నామ శ్రావణ్ అధ్యక్షతన శాంతినగర్ హనుమాన్ టెంపుల్ నందు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సమావేశం జరిగింది. మావేశానికి ముఖ్యఅతిథిగా అసెంబ్లీ కన్వీనర్ రెవెల్లి రాజు, కో- కన్వీనర్ ఫణిందర్ లు విచ్చేశారు.ఈ సమావేశంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ ఉప్పల్ శాఖ కన్వీనర్ గా అరటికాయల వంశీకృష్ణ ముదిరాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో గోరిగే కృష్ణ , షామీర్పేట ధర్మారెడ్డి , రావుల బాలకృష్ణ గౌడ్ , బొంగు రమేష్ గౌడ్, యూబి చారి , రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, సంఘం పెద్దలు నామ విశ్వనాథ్, జి. రాజ్ కుమార్, జి. నామ



కార్తీక్, జి లు, ఉత్సవ సమితి సభ్యులు వర్కల రాజేందర్ గౌడ్, బోరంపేట మురళీకృష్ణ, శ్రీనివాస్ ముదిరాజ్, దువ్వాళ రమేష్, ఉప్పు శంకర్ గుప్తా, ఈదులకంటి నవీన్ గౌడ్, గోరిగే శ్రీకాంత్, రావుల అఖిలేష్ గౌడ్, ఆకుల రాకేష్, ఆకుల రిషికేష్, గుండె పునేందర్, ఈగ నవీన్ ముదిరాజ్,షేర్యర్ లాఖాన్, మురళీకృష్ణ, అంకన్న గారి మహేష్ రెడ్డి, కార్తీక్, శ్రీరాం విజయ్, జస్వంత్ రెడ్డి, అంబటి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యాదవ సంక్షేమ సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కన్వీనర్ గా చందు వరుణ్ యాదవ్




రామంతాపూర్, ఆగస్టు 27( అగ్రనేత ): తెలంగాణ యాదవ సంక్షేమ సంఘం మేడ్చల్ మల్కాజ్ గిరి యూత్ కన్వీనర్ గా చందు వరుణ్ యాదవ్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీనవేనీ మల్లేష్ యాదవ్, యువజన అధ్యక్షుడు గంగుల మధు యాదవ్ లు నియమించి ఈ మేరకు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా చందు వరుణ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు తనవంతు బాధ్యతలను యాదవుల యొక్క సమస్యలపై నిరంతరం పోరాడుతానని, యాదవ్ ఐక్యతకు కృషి చేస్తానని సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ యాదవ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పేద విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్- రాగిడి లక్ష్మారెడ్డి







రామంతాపూర్, ఆగస్టు 27( అగ్రనేత ): మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతపూర్ డివిజన్ లో జిల్లా పరిషత్ హై స్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు.రామంతపూర్ డివిజన్ లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ %ం% చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను, ప్లేట్లను తన చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పా- ఠశాలలను దత్తత తీసుకొని, పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటి పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు, అందజేశారు. అలాగే క్రీడా సామాగ్రి మరియు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను విద్యార్థులకు అందజేస్తున్నట్లు వెల్లడించారు.ఆర్థికంగా పై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు, విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగిందని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్ ది అని ఆయన పేర్కొన్నారు.రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి లక్ష్మారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మధుర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# కెసిఆర్ చెప్పినట్టే కడిగిన ముత్యంల బయటికి వచ్చిన ఎమ్మెల్సీ కవిత : కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





ఉప్పల్, ఆగస్టు 27 ( అగ్రనేత ): ఎమ్మెల్సీ కవిత కు అత్యున్నతమైన న్యాయస్థానం సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడం పట్ల మొదటగా ధన్యవాదాలు తెలుపుతూ, ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. నిజాన్ని నాలుగు గోడల మధ్యలో దాయలేమని ఏ ఆధారాలు చూపకుండా అక్రమంగా 166 రోజులు జైల్లో కవిత ని పెట్టడం చాలా బాధాకరమైన విషయమని రాజకీయ ప్రేరేపిత కేసుల్లో ఆఖరికి న్యాయమే గెలిచిందని,రాజకీయ కక్షతో కవిత ని జైలుకు పంపించామని శునకానందం పొందిన వాళ్లకు ఇది చెంపపెట్టు అని పేర్కొన్నారు. ఐదు నెలల కాలంలో 11 కిలోల బరువు తగ్గి మూడు- సార్లు అస్వస్థకు గురైన తలవంచని యోధురాలు తను నమ్ముకున్న లక్ష్యం కోసం ఎంత కష్టమైనా భరించింది తప్ప చేయని తప్పుకు కాంప్రమైజ్ అవ్వలేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ కవిత కి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం నిజంగా కూడా ఎంతో సంతోషకరమైన విషయమని బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్న ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు





ఉప్పల్ ఆగస్టు 27( అగ్రనేత ): ఉప్పల్, కూరగాయల మార్కెట్ వారి ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం లో ఉప్పల్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి గారితో కలిసి కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి లు పాల్గొన్నారు.అమ్మ వారి కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కూరగాయల మార్కెట్ సభ్యులతో కలిసి కల్యాణంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ కూరగాయల మార్కెట్ సభ్యులు మందముల జగన్ రెడ్డి ,బోరంపేట రామ్ ,పి నర్సింహా రెడ్డి ,తుమ్మల రాజేందర్ రెడ్డి ,రాజు ,బోరంపేట రవి ,గౌరిశెట్టి శ్రీనివాస్ ,మామిండ్ల ప్రసాద్ ,బీల్ ,మల్లేష్ ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,పాలడుగు లక్ష్మణ్ ,వెంకట్ రెడ్డి ,బోరంపేట రాములమ్మ ,బోడ బాలమ్మ,సుగుణ , తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తా: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





కాప్రా, ఆగస్టు 27( అగ్రనేత ): ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.మంగళవారం కాప్రా డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి గూడ సాయి సుమ ఎంక్లేవ్ లో 32 లక్షల నిధులతో చేపట్టిన అండర్ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అను నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్ ఏజీఎం సతీష్ , జీఎం రోహిత్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి రెడ్ రిబ్బన్ క్లబ్ కార్యక్రమంలో హెచ్ ఐ .వి . పై అవగాహన సదస్సు.

అగ్రనేత న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ స్., టెడ్.రిబ్బన్.క్లబ్. జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి హెచ్ఐవి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సాపూర్, ఎల్లంకి డిగ్రీ కళాశాల నర్సాపూర్, టర్.మహిళా డిగ్రీ కళాశాల మెదక్ మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ .స్. వాలంటీర్స్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వై. ప్రవీణ్ కుమార్ వైస్ ప్రిన్సిపల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి కె. రాజేశ్వర్ %ణూ=జ% కౌన్సిలర్ పి. భవాని ప్రాజెక్టు కోఆర్డినేటర్, హెూప్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ హెచ్ ఐ వి .నిర్మూలన, అవగాహన ఎంతో అవసం-మని, గర్భస్థ స్త్రీలకు ముందుగానే పరీక్షలు జరిపి లైంగిక వ్యాధులను, హెచ్ఐవి యొక్క వ్యాప్తిని సులువుగా ప్రభుత్వ ఆసుపత్రులలో గుర్తించవచ్చని ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి ఇతరులను అవగాహన పరచాలని ముఖ్య అతిధులు వివరించారు. హెచ్ ఐ వి. పరీక్షలను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా పొందవచ్చని పేర్కొన్నారు. నర్సాపూర్




కళాశాలకు చెందిన డాక్టర్ బి సురేష్ కుమార్ స్.ప్రోగ్రాం ఆఫీసర్ .ఫ్ట్.ప్రెసెంటేషన్ ద్వారా హెచ్ఐవి పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్, జంతు శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ జె. విశ్వనాథం, సోమనాథ్ పో.ఎల్లంకి డిగ్రీ కళాశాల, శరత్ దీపిక .పో.ట.మహిళా డిగ్రీ కళాశాల, పి. మంజుల, కే. మల్లేశ్వరి మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యమంలో విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు.

# న్యాయం గెలిచింది ఏప్పటికైనా ధర్మమే గెలుస్తుంది



అగ్రనేత న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం పట్ల వర్షం వ్యక్తం చేసిన మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ అరెళ్ళ మల్లికార్జున్ గౌడ్, బి ఆర్ ఎస్ నాయకులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో గత ఐదు నెలలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో గౌరవ. సుప్రీం కోర్ట్ వారిపై చేసిన అభియోగాలు పరిశీలించి నేడు బెయిల్ మంజూరు చేసినందున హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం నాడు మెదక్ పట్టణం రాందాస్ చౌరస్తాలో మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్, బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో బానసంచ కాల్చి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుంది వారిపై చేసిన అభియోగాలు కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగమే. ఇకపై వారి కార్యచరణ తెలంగాణ రాజకీయాలలో ఒక మార్పును తెస్తుందని భావిస్తూ మహిళ నాయకురాలిపై చేస్తున్న ఆరోపణలు అభియోగాలు విరమించుకొని సురక్షిత్ భారత్ వైపు వారు అడుగులు వేస్తే బాగుంటుందని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు ఆకిరెడ్డి కృష్ణారెడ్డి,జయరాజ్ , సులోచన ప్రభు రెడ్డి ,ఆర్కే శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్లు అంకం చంద్రకళ, సోహెల్ మహిళా నాయకురాలు రాధా,నాయకులు కసాపురం మధు,జుబేర్ అహ్మద్, నియాజ్ ఫాజిల్ మలిశెట్టి రవి ,కసాపురం కిరణ్ జగదీశ్వర్ మల్లూరి యంబిపూర్ మహేష్ యాదవ్, గోల్కొండ చాన్ ,కొలుపుల రాజు ,అనూప్, అమెర్ తదితరులు పాల్గొన్నారు.

# బీటి రోడ్డు పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి.

సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : సంగారెడ్డి జిల్లా మున్సిపాలిటీలోని 28వ వార్డులో ఉన్న చానక్క పూరి కాలనీలో 40 లక్షలతో బీటీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి మంగళవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. పనులు నాణ్యతగా చేయాలని కాంట్రాక్టర్లను సూచించారు. ఏకాంట్రాక్టర్ అయినా పనులు నాణ్యత లోపం చేస్తే వారికి బిల్లు చేసేది ఉండదని ఆమె కఠినంగా తెలిపారు. చాణక్యపురి కాలనీవాసులు అందరు కలిసి ఆమెను పరిశుభ్రత గురించి అడిగి తెలుసుకున్నారు. చెత్త బండి వాళ్ళు రోజు రావడం లేదని ఒక రోజు తప్పించి ఒకరోజు రావటం వల్ల చెత్తను వేయడం కుదరటం లేదని రోజు వచ్చేలా చూడమని వారు కోరారు. అలాగే మురికి నీరు నిలవకుండా మ్యానువల్స్ మరియు మోరీలకు కాలువలను శుభ్రం చేయాలని మున్సిపల్ చైర్మన్ వాళ్లు కోరారు. ప్రదీకాలానికి ఒక చెత్త బండి పెట్టామని ప్రతిరోజు వస్తారని ఇకనుంచి ఏమి చెంత వద్దని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉమామహేశ్వరి పక్కవాడు కౌన్సిలర్లు కూడా



పాల్గొన్నారు.

# మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ సమావేశం.

అగ్రనేత న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు:రాబోయే గణేష్ ఉత్సవాల సమన్వయ సమావేశం హాజరైన పలువురు గ్రామ పెద్దలు నాయకులు తదితరులు ప్రజాక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని



కులాల మత పెద్దలతో మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్లో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు పోలీస్ శాఖకు సహాయంగా ఉండి గణేష్ పండుగనుఆనందంగా నిమర్జనం చేయాలని మండపాల నిర్వాహకులకు సూచనలు . సమస్యాత్మక ప్రాంతాలు ఉంటే భద్రత అవసరమైన చోట్ల ప్రత్యేక పికెట్ ఏర్పాటు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వదంతులు నమ్మవద్దని, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని, తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి. మంగళవారం మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ మీటింగ్ మెదక్ డి.ఎస్.పి .ప్రసన్న కుమార్ మరియు మెదక్ పట్టణ సీఐ శ్రీ.నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి .. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి. .డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాలకు సంబంధించి పలు సూచనలు చేయడమైనది. మెదక్ జిల్లా చాలా ప్రశాంతమైన జిల్లా అని గణేష్ ఉత్సవాలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వదంతులు నమ్మవద్దని, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని, తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక మండపాల నిర్వాహకులకు మండపాల నిర్వహణకు పర్మిషన్లు కచ్చితంగా తీసుకోవాలని తెలిపారు. పోలీస్ శాఖ కు సహాయంగా ఉండి గణేష్ పండుగను ఆనందంగా నిమర్జనం చేయాలని మండపాల నిర్వాహకులకు తెలిపారు. గణేష్ మండపాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. మండపాల వద్ద అసంగీక కార్యకలాపాలు జరిపితే కఠిన చర్యలు 9 రోజులు మండపాల వద్దకు రాత్రి పోలీస్ పెట్రోలింగ్ ఈ సంవత్సరం వినాయక చవితి నవ రాత్రులు తేదీ:07-09-2024 నుండి విగ్రహాల స్థాపనతో ప్రారంభమై తేదీ:17-09-2024 న శోభాయాత్ర ఊరేగింపుతో ముగుస్తుంది. ఇట్టి శోభయాత్ర జరుపుకోను సమయంలో ప్రజాక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని కులాల మత పెద్దలతో షాద నగర్ పోలీస్ స్టేషన్లో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసినామాని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుపుకునే అతి పెద్ద పండుగలలో గణేష్ పండుగ ఒకటని గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల సమస్య తలెత్తకూడదని, ఈ విషయంలో అధికారులు, సిబ్బంది కలిసి పనిచేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో వేడుకలు జరిగేలా భద్రతా చర్యలు చేపడుతున్నామని గణేశ విగ్రహాల ప్రతిష్ఠాపనకు సంబంధించి ఇన్స్పెక్టర్లు ముందుగా నిర్వాహకులతో సమావేశమై ఏర్పాట్లను సమీక్షించాలని తెలిపారు. ఆయా ప్రాంతాల్లోని ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకోవాలని, నిర్వహణ, భద్రతకు సంబంధించి మున్సిపల్, అగ్నిమాపక, నీటి పారుదల శాఖ, వైద్య, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని విజిబుల్ పోలీసింగ్కు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని గణేష్ మండపంలో రోజంతా కనీసం ఇద్దరు వాలంటీర్లు ఉండేలా నిర్వాహకులు చూడాలని, మండపాల్లో షార్ట్ సర్క్యూట్ జరగకుండా నాణ్యమైన వైర్లను మాత్రమే వాడాలని ఎస్పి సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకుల వివరాలు, ఫోన్ నంబర్లు, కమిటీ వివరాలు, మండపాల ఇన్ఛార్జ్ ఫోన్ నంబర్లతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని విద్యుత్ ప్రమాదాలు, ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని గణేష్ మండపం నిర్వహణ కమిటీ వివరాలను సేకరించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు వినాయక మండపాల దగ్గర ఘర్షణలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాలు ఉంటే భద్రత పెంచాలని, అవసరమైన చోట్ల ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేస్తామన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వదంతులు నమ్మవద్దని, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని, తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మల్లికార్జున్ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ గారు బీజేపీ మెదక్ %×/ఏ% పంజా విజయ్కుమార్ కౌన్సిలర్లు ప్రభు రెడ్డి లక్ష్మీనారాయణ గౌడ్ వంజరి రాజు బొద్దుల కృష్ణ అవారి శేఖర్ ఎకె. రెడ్డి కసపురం మధు రామగిరి శ్రీనివాస్ గంగాధర్ అరీఫ్ హుస్సియన్ (ఎడ్గా అధ్యక్షుడు) అరెళ్ల అరవింద్ గౌడ్ (భజరాండల్) సయ్యద్ మున్నా (మాజీ కౌన్సిలర్) జాయ్ ముర్రే (%జూ×%) శాంసన్ సందీప్ (%జూ×%) అహ్మద్ (కాంగ్రెస్) తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

అగ్రనేత న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: మెదక్ జిల్లా నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి , వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆస్పత్రిలో రోగుల తో మాట్లాడారు ఎక్కడ నుంచి వచ్చారు? ఎన్ని రోజులు నుంచి హాస్పిటల్ లో ఉంటున్నారు? ఏం జబ్బు వచ్చింది ? ఏం మందులు వాడుతున్నారు? ఇంక ఎన్ని రోజులు వైద్యులు ఉండమంటున్నారు అంటూ ప్రతి రోగి దగ్గరికి వెళ్లి పలకరించారు. వైద్య సేవలు ఎలా అందుతున్నావి, హాస్పిటల్లో ఏదైనా సమస్యగా ఉందా? అంటూ అన్ని వార్డులో ఉన్న రోగులను వివరాల అడిగి తెలుసుకున్నారు. మెడికల్ స్టోర్ రూమును పరిశీలించి సిబ్బందిని మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు. జిల్లాలో కేవలం మూడు తీవ్ర జ్వర కేసులు మాత్రమే ఉన్నాయని, అవి కూడా తగ్గుముఖం పట్టాయని తెలిపారు. అంటూ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని వైరల్ ఫీవర్, డెంగు, మలేరియా లాంటివి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గుంతలలో మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి అని ఆయన అన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమల వ్యాప్తిని అరికట్టడానికి కిరోసిన్, క్రూడ్ ఆయిల్ ను చల్లడం ద్వారా దోమలను నివారించవచ్చని ఆయన చెప్పారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియా, చికెన్ గున్యా తదితర వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇండ్లల్లో నీటి నిలువలు లేకుండా, పరిశుభ్రంగా ఉంచుకోవలాన్నారు. ఇంటి పరిసరాలలో పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పగిలిన సీసాలు, ప్లాస్టిక్ కవర్లు, వాడిన టీ కప్పులు, ఇతర నీటి నిలువలు గల చిన్న పాత్రలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు.



వారానికి ఒక సారి నీటి పాత్రలను శుభ్రపరచి నీటిని నింపుకోవాలనీ, ఇండ్ల లో వాడే కూలర్స్, ఫ్రీజ్, ఏ సీ లలో నీరు నిల్వ లేకుండా ఎపటికప్పుడు శుభ్రపరచుకొని జాగ్రత్త పడాలన్నారు. నిల్వ ఉన్న నీటిలో లార్వాను గుర్తించి ఇలాంటి వాటివల్ల సీజనల్ వ్యాధులు వస్తాయని ఇలాంటి వాటిని నిర్మూలించాలని అధికారులకు సూచించారు.జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పాడుబడిన బావులను, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను తొలగించాలని, మలేరియా, డెంగీ ,టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉన్నందున అధికారులు క్షేత్రసా-ధయిలోకి వెళ్లి పరీక్షలు జరిపించాలని అన్నారు. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలని కాచి చల్లార్చిన నీటి మాత్రమే తాగాలని తెలిపారు. ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. అల్పాహారం వేడి చేసిన భోజనం తీసుకోవాలన్నారు. నిలువ చేసిన పదార్థాలు బయట తినుబండాలకు దూరంగా ఉండి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బిఆర్ఎస్ రెండు పార్టీలు కుమ్మక్కై కవితకు



## బెయిల్ కాంగ్రెస్ నాయకులు బుడ్డ స్వర్ణలతా భాగ్యరాజ్.

అగ్రనేత సిద్దిపేట జిల్లా బ్యూరో: బిజెపి టిఆర్ఎస్ కుమ్మక్కు తోనే కవితకు బెయిల్ కేటీఆర్, హరీష్ రావు బిజెపి నేతల చుట్టూ తిరిగి కవితకు బెయిల్ తెప్పించు కున్నారని మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుద్ద భాగ్యరాజ్ ఆరోపించారు బిజెపి ,బీఆర్ఎస్ కుమ్మక్కు వల్లే ఇది సాధ్యమైందన్నారు ఈ బెయిల్ తో బిజెపిలో టిఆర్ఎస్ విలీన ప్రక్రియ మొదలైందని దీన్ని రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు అధికార పార్టీ కాంగ్రెస్ , సీఎం రేవంత్ రెడ్డిని ఇబ్బంది పెట్టేందుకే బిజెపి, బీఆర్ఎస్ ఒకటవుతున్నాయని ఆయన మండిపడ్డారు.

# అదనపు బాధ్యతలు చేపట్టిన డిఐఈఓ గా మాదవి



అగ్రనేత న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్( డిఐఈఓ)గా మెదక్ లోని బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవి మంగళవారం అదనపు బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ డిఐఈఓ గా పనిచేసిన సత్యనారాయణ ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ చేపడుతున్న నేపథ్యంలో జిల్లా లో సీనియర్ ప్రిన్సిపాల్ గా ఉన్న మాదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ విద్య బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో మెదక్ జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు తనవంతు ప్రయత్నిస్తానని ఆమె తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఉండే కళాశాలలపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కళాశాలలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ (టిజీఎల్ఏ) రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీపతి సురేష్ బాబు ఆధ్వర్యంలో సంఘం నేతలు కలిసి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో టిజీఎల్ఏ జిల్లా అధ్యక్షులు ఉస్మాన్, ప్రధాన కార్యదర్శి వేణు మాధవ్, కోశాధికారి సంజీవ్ జిల్లా నాయకులు అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

ఆర్మూర్ ఆగస్టు 27 అగ్రనేత ప్రతినిధి లిక్కీ శ్రావణ్ : ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రి నీ ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మంగళవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రి లో కలియ తిరుగుతూ బెడ్స్,లాబ్, కిచెన్ మరియు ఇతర వార్డ్ లు రిశీలించారు,బాత్రూం శుభ్రంగా ఉంచాలని గర్భిణీ మహిళలకు ప్రత్యేకంగా కుర్చీలు ఇవ్వండి వారికి ఇబ్బంది లేకుండా చూడాలని డాక్టర్ల ను కోరారు.సాధ్యమైనంత వరకు ప్రభుత్వ దావకానలు మందులు ఉంటున్నాయని లేనియెడల జనరిక్ మందులు మాత్రమే రాయాలని సూచించారు, వచ్చిన రోగులు మాత్రం ఎక్కువ శాతం పేదవారు ఉంటారని వారికి సరైన వైద్యం అందించి భరోసా కల్పించాలని గర్భిణీ స్త్రీలకు నార్మల్ డెలివరీ వల్ల ఉపయోగాలు నార్మల్ డెలివరీ కోసం చేసే ఎక్సర్సైజులు తెలపాలని మహిళా వైద్యురాలకు తెలిపారు ఎక్కువ శాతం నార్మల్ డెలివరీ చేయాలి ,చిన్న పిల్లలకు వైరల్ ఫీవర్ లాంటి రాకుండా డాక్టర్లు తగు జాగ్రత్త చెప్పాలని, ఎక్స్ రే మిషన్లు లేకుండా పేషెంట్ ఇబ్బంది చెందుతున్నారని వైద్యులు తెలిపారు హాస్పిటల్లో ఏమేమి అవసరము



నివేదిక ఇవ్వాలని వైద్యులను కోరారు ఒకసారి ప్రతి నెలకు ఒకసారి ఆస్పత్రిని పరీక్షించడానికి రావడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు

# ఆత్రేయ పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



ఆర్మూర్ ఆగస్టు 27, అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్ : ఆర్మూర్ పట్టణంలోని జర్నలిస్టు కాలనిలో గల ఆత్రేయ పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు. గోపికలు, యశోద నందులు, దేవకీ వసుదేవుల, బలరామ వివిధ వేషధారణతో చిన్నారులు నృత్య కేళి లతో పండగ సంబరంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా డైరెక్టర్ మాధురి మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలు, మరియు చిన్నారులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరిపితే ఉల్లాసంగా ఉంటూ చదువు మీద కూడా ఆసక్తి చూపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరేష్, ఉపాధ్యాయులు వంశి, నవ్య, ప్రణిత, రజిత, ధనలక్ష్మి రుతిక, స్వరూప, రాకేష్, విష్ణు, భవాని, శివాని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డంప్ యార్డ్ ను తీసేయాలని తాండవాసుల ధర్నా

సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి మండలం పసల్వాది శివారులోని ఉన్న సంగారెడ్డి మున్సిపాలిటీ డంపు యార్డ్ ముందు తాండవాసులు మంగళవారం ధర్నా నిర్వహించారు. తండావాసులకు దగ్గరలో ఉన్నటువంటి డబ్బు యాడ్ కు గ్రామస్తులు మాట్లాడుతూ డంపు యార్డులో చెత్త పేరుకుపోవడంతో దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. వెంటనే ఇక్కడి నుంచి డంపు యాడును తరలించాలని కోరారు. డంపు యార్డ్ మూలంగా తండవాసులకు అందరికీ జరాలు ఈ దుర్వాసనకు మలేరియా వంటి వ్యాధులు వస్తున్నాయని వారు తెలిపారు. డంపు యాడు ఇలాగే ఉంటే మేము సంగారెడ్డి కలెక్టరేట్ ముందు ధర్నా చేపడతామని వారు తెలిపారు. డంపు యాడులు ఎక్కడ వేసిన ఊరికి దూరంగా వేయాలని వారు తెలిపారు డంప్యాడ్ ఊరికి వారు దూరంలో ఉండాలని ఎటువంటి ప్రజలకు ఇబ్బంది లేకుండా డంప్యాడ్లను నెలకొల్పాలని వారు సూచించారు. లేనియెడలో



గ్రామం తో సహా అందరం వచ్చి సంగారెడ్డి కలెక్టర్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

# విద్యుత్ శాఖ ఎస్ ఈ శ్రీనాథ్ను సన్మానించిన ఉద్యోగులు.




సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : సంగారెడ్డి జిల్లా విద్యుత్ శాఖ సూపర్డెంట్ గా ఇంజనీర్ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఐ . శ్రీనాథ్ను విద్యుత్ శాఖ ఉద్యోగులు మంగళవారం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖలో అనుభవం ఉన్న ఉద్యోగులు చాలామంది ఉన్నారు కనుక ఇలాంటి ఇబ్బందులు లేకుండా సంగారెడ్డి శాఖలో పనిచేస్తున్న వారందరూ సమానంగా చూస్తానని ఆయన తెలిపారు. సహా ఉద్యోగులందరూ ఎవరు పని వారు చేసుకుంటే ఇలాంటి ఇబ్బందులు ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు సంగారెడ్డి టౌన్ టు, ఏ ఈ, రాజేశ్వర్ స్వామి, ఇతర ఉద్యోగులు అందరూ పాల్గొన్నారు.

# విజృంభిస్తున్న విష జ్వరాలు తస్మాత్ జాగ్రత్త

సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి జిల్లాలో ఉమ్మడి మెదక్ జిల్లాలో విష జ్వరాలుబిస్తున్నాయి దీంతో సంగారెడ్డి మెదక్ జిల్లాలోని ఆసుపత్రి రోగులతో కిటకిటలాడుతున్నాయి. జిల్లాలో ఇప్పటికే దేన్గుతూ ముగ్గురు మృతి చెందారు రెండు నెలల్లో ఇప్పటివరకు సంగారెడ్డిలో 126 మెదక్లో 26 సిద్దిపేటలో 56 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. గ్రామాలలో తండాలలో పరిస్థితి మరి దారుణంగా ఉంది అని తెలిపారు. జ్వరం రాంగనే మరియు దేన్గ జ్వరం అనేది నిర్ధారణ చేసుకోవాలి ప్రతి 200 మందిలో 13 మందికి పాజిటివ్ వస్తుంది. దీంతో జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డెంగు పరీక్షలు చేయించాలని వైద్యులు హెచ్చరించారు. లేదంటే నాలుగు ఐదు రోజుల్లో పరిస్థితి విషమించే ప్రమాదం ఉ ఒటుందన్నారు. డెంగు కారణమైన టైగర్ దోమ నీటిలో పెరిగి ఎక్కువ కొడుతుంది కాబట్టి డెంగ్యూ ఫీవర్ ఎవరికైనా రెండోసారి సూక్తి, మొదటిసారి కంటే తీవ్రంగా ఉండొచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. డెంగీ వైరస్ లో నాలుగు రకాలు ఉన్నాయి ఒక రకం వైరస్ లో ఒక్కసారి ద వస్తుంది మొదటిసారి ఒక వేరియంట్ సోకి, రెండోసారి వేరియంట్ వల్ల జ్వరం వస్తే మాత్రం ప్రమాదకరం. ఎందుకంటే శరీరంలో ఒక వేరియంట్ లోకి వ్యతిరేకంగా వృద్ధి చెందిన రోగ నిరోధక శక్తి రెండోసారి పనిచేయడం అనుమానమే అని వైద్యులు చెబుతున్నారు.



అలాగే జిల్లా వైద్యనిపుణులు కూడా వెంటనే వైద్య పరీక్షలు చే స ం కో వా ల ని తెలుపుచున్నారు. ప్రస్తుతం డెంగు కేసులు పెరుగుతుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. రెండవసారి డెంగ్యూ బారిన పడడం ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. వారిలో తీవ్రమైన కడుపునొప్పి, నిరంతర వాంతులు, శ్వాస ఇబ్బందులు, చిగుళ్ళు ముక్కు నుంచి రక్తస్రావం, అలసట సోకిన ఆడ లేడీస్ దోమలు కుట్టడం ద్వారా వ్యాపిస్తుందని సైరైన చికిత్స ద్వారా రోగి ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చు అని వైద్యులు తెలుపుతున్నారు.

# హైడ్రా కమీషనర్ రఘునాథ్ కలిసిన కార్పొరేటర్ రాజలక్ష్మి



అగ్రనేత రిపోర్టర్ మల్కాజ్గిరి :వినాయక్ నగర్ కార్పొరేటర్ హైడ్రా కమీషనర్ శ్రీ రఘునాథ్ ని మరియాదపూర్వకముగా కలుసుకున్నారు మరియు చేస్తున్న మంచి పనికి అభినందనలు తెలిపారు. సరస్సుల ఆక్రమణలకు సంబంధించి ఒక్కో కార్పొరేటర్ తమ తమ సమస్యలను ప్రస్తావించారు. వినాయక్ నగర్ కార్పొరేటర్ శ్రీమతి రాజ్యలక్ష్మి రంగనాథ్తో మాట్లాడుతూ.. బండ చెరువు 102 ఎకరాలు ఉండగా, నేడు 45 ఎకరాలు మాత్రమే ఉందని, సాగునీటి శాఖ మురుగు నీటి మళ్లింపునకు పనులు మొదలు పెట్టినా, చట్టపరమైన చిక్కులతో పనులు ఎక్కడివి అక్కడే ఆగిపోయినవని, ఈ విషయములో ఆయన జోక్యం చేసుకొని, చెరువును మురికి కూపం కాకుండా రృక్షించాలని, కోరారు. మధ్యతరగతి పేద ప్రజల ప్రయోజనాలను కాపాడాలి, ప్రస్తుత సరస్సును కూడా రక్షించాలని క్యానం రాజ్యలక్ష్మీ కోరారు.

# రాంకీ అక్రమ నిర్మాణాలపై కొరడా.



వార్తా కథనాలపై స్పందించిన జే ఎం సి కమిషనర్, కాప్రా ఎమ్మార్వో.

అగ్రనేత రిపోర్టర్ జవహర్ నగర్ :రంగంలోకి దిగిన టిపీఓ స్రవంతి, ఆర్ఐ వీరేంద్ర సాయి. చెన్నాపురం నుండి తిమ్మాయిపల్లికి వెళ్లే ప్రధాన రహదారిని ఆనుకొని రాంకీ సంస్థ అక్రమంగా ప్రహరీ గోడను నిర్మిస్తున్న వార్తను వివిధ పత్రికల్లో చానల్ల లో రావడంతో స్పందించిన మున్సిపల్ కమిషనర్ మోహన్ రెడ్డి, కాప్రా ఎమ్మార్వో సుచరిత అక్రమ నిర్మాణాలను తొలగించాల్సిందిగా తమ సిబ్బందిని ఆదేశించారు. వెంటనే రంగంలోకి దిగిన టిపిఓ స్రవంతి, ఆర్ఐ వీరేంద్ర సాయి రామ్కీ నిర్మిస్తున్న అక్రమ ప్రహరీ గోడను జెసిబి సహాయంతో తొలగించారు. కాగా రామ్కీ సంస్థ నిర్మిస్తున్న ప్రహరీ గోడ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని, అక్రమ నిర్మాణాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని మున్సిపల్ అధికారులు తెలిపారు.

# కూచిపూడి నాట్య ప్రదర్శనలో అవార్డు అందుకున్న మోక్షధృతి



(అగ్రనేత - ఘట్కేసర్ ) నృత్య రంగంలో రాణించి ప్రపంచసాయి గుర్తింపు సాధించాలని సంఖ్యా శాస్త్రవేత్త, జ్యోతిష్యుడు దైవజ్ఞశర్మ తెలిపారు. నగరంలోని రవీంద్రభారతిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా విజయ మాధవి సేవా సాంస్కృతిక అకాడమీ ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సీ నగర్ కు చెందిన మోక్షధృతి పాల్గొని అత్యుత్తమ నాట్య ప్రదర్శన ప్రదర్శించి దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నృత్య రంగంలో బాలికలు రాణించాలని, భారతీయ నృత్యాన్ని




ప్రపంచ దేశాలకు చాటి చెప్పేలా ప్రదర్శనలు ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మోక్షధృతిని అభినందించి ఆయన చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. లహరిశ్రీ నృత్య నికేతన్ చైర్ పర్సన్, నాట్య గురువు డాక్టర్ పి. ఝాన్సీరామ్ మాట్లాడుతూ సాంస్కృతిక రంగాలలో రాణించిన ప్రతి ఒక్కరికి ఉజ్వల భవిష్యత్తు ఉ ంటుందని చెప్పారు. కూచిపూడి నాట్య ప్రదర్శనలో మోక్షధృతి అత్యుత్తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అకాడమీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు వివిధ నృత్య అకాడమీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూయల్ డ్రాప్స్ కంపెనీలో జాతీయ పెట్రోలియం 167వ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు

సదాశివపేట అగ్రనేత న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ ఫ్యూయల్ డ్రాప్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ రాఘవేందర్ ఫైనాన్సియల్ మేనేజర్ రణవీర సంధ్యా పల్లవి వెంకటేష్ బంటి ధర్మరాజుతదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కూన వేణుగోపాల్ మాట్లాడుతూ మానవ మనుగడకు పెట్రోల్ డీజిల్ ఎంతో ముఖ్యమైనవని సముద్ర భూగర్భంలో నుంచి వెలికి తీసే పెట్రోలు డీజిల్ లను భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని పొదుపుగా వాడుకోవాలని, అదేవిధంగా ఈ యొక్క ఫ్యూయల్ డ్రాప్స్ డోర్ స్టెప్ ద్వారా స్కూల్స్ కాలేజెస్ మరియు చిన్న తరహా భారీ తరహా పరిశ్రమలు నిర్మాణ రంగ సంస్థలు ట్రావెల్ ఏజెన్సీస్ లు ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలు పూర్తిగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నమ్మకంగా నిక్కచితంగా ప్రజలకు ఈ యొక్క ఫ్యూయల్ డ్రాప్స్ అందుబాటులో ఉంటుందని, ఇంత మంచి సదుపాయాన్ని కల్పించిన ఫ్యూయల్ డ్రాప్స్ సీఈఓ రాధా కిషన్ గారిని అభినందించారు ఈ సందర్భంగా



పేర్కొన్నారు

# మార్కెండేయ మార్గంలో ముందుకు సాగాలి



తొగుటలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.

అగ్రనేత సిద్దిపేట జిల్లా బ్యూరో తొగుట : భక్తి కి ముక్తికి ముందు వరుసలో నిలిచే భక్త మార్కెండేయ మార్గంలో అందరు ముందుకు సాగాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. తొగుటలో జరుగుతున్న మార్కెండేయ దేవాలయం లో జరుగుతున్న ప్రతిష్టా మహోత్సవం లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ బిజీ ప్రపంచంలో. దైవభక్తి తో ప్రశాంతంత చేకూరుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాల నిర్మాణంతో ఆధ్యాత్మిక ప్రశాంతత చేకూరంతుందన్నారు. కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, పద్మశాలి సంఘం అధ్యక్షులు లక్ష్మినారాయణ, నాయకులు సుతారి లలిత రమేష్, చిలివేరి మల్లారెడ్డి, దోమల కొమురయ్య, మంగ నర్సింలు, వేల్పుల స్వామి, కంది రాంరెడ్డి, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, కుర్మ యాదగిరి,గొడుగు ఐలయ్య, కొల కనకయ్య,పబ్బతి వెంకటరెడ్డి, మంగ యాదగిరి, భాస్కర్ గౌడ్,,వెంకటేష్ గౌడ్, తగరం అశోక్, రాంబాబు, బిక్షపతి, శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# కుషాయిగూడ డిపో ఆర్టీసీ కార్మికుల నిరసన

అగ్రనేత రిపోర్టర్ కాప్రా :తెలంగాణ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ వరుగంటి సురేందర్ గౌడ్ ఆధ్వర్యం లో ఆందోళన చేపట్టారు. పని భారం,ప్రభుత్వంలో విలీనం, బాండు డబ్బులు, పీఆర్సీలు, మహాలక్ష్మి టికెట్ల కండక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు విధులు నిర్వహిస్తూ తాము శాంతియుతంగా నిరసన తెలుపుతున్నట్లు ఆర్టీసీ కార్మికులు వెల్లడించారు ఈ నిరసన కార్యక్రమం లో సునీల్, అజయ్,కేశవ్,భాను, దుర్గా చారి, ఐలయ్య, సామ్యూల్ ఉద్యోగులు




భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# గోమాతను పూజిస్తే శ్రీకృష్ణుని పూజించినట్లే : ముడుంబై వెంకట రమణా చార్యులు



అగ్రనేత రిపోర్టర్ మల్కాజిగిరి :గోమాతకు హిందూ ధర్మంలో ఎంతో పవిత్రత ఉందని, గోమాతను పూజిస్తే శ్రీకృష్ణుని ఆరాధించినట్టేనని ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు, అలంకార బ్రహ్మ ముడుంబై వెంకట రమణా చార్యులు అన్నారు. మంగళవారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రాతః కాల ఆరాధన , అభిషేకం, స్వామివారికి విశేష అలంకరణ, తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయని కార్యనిర్వహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు. ఇట్టి సందర్భాన్ని పురస్కరించుకొని గో పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. గోమాతకు ప్రత్యేక పూజలు చేసి ప్రత్యేక నైవేద్యాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు మాట్లాడుతూ మాట్లాడుతూ గోమాత రక్షణ, సేవ, పూజ అత్యంత పుణ్యప్రదమని, ఆవులో సకల దేవతలూ కొలువై ఉంటాయన్నారు. శ్రీకృష్ణుడు గోవులపట్ల ప్రకటించిన అవ్యాజమైన ప్రేమ.. వంటివెన్నో ఇందుకు ఉదాహరణ, గోవులో లక్ష్మీ,గౌరీ, సరస్వతీ మాతలు కొలువై ఉ ంటారని, మూడుకోట్ల దేవతలు. చతుర్దశ పురాణాలు నిక్షిప్తమై ఉ ంటాయని పురాణాలు చెబుతున్నాయన్నారు. పంచామృతాల్లో గోక్షీరం, నెయ్యి, పెరుగు గోవు నుంచి వచ్చేవేనని, వీటితో బాటు గోమూత్రం, గోమయం విశేష ప్రాధాన్యత కల్గినవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, వేణుగోపాల చార్యులు, ఆలయ క్లర్క్ సంద్ర సుధాకర్, భక్తులు జోగేష్ కుమార్, నాగరాజు, సత్యం, గణేష్(కన్న), రవీందర్, శ్రీనివాస చారి, దేవి, మాధవి, రేఖ, భాను, న ా ర్య క ం వ ా రి, అరుణ, రోషిణి, శ్రీదేవి, లలిత ,ప్రభాకర శర్మ, సునీత,వరద రాజ తదితర భక్తులు పాల్గొన్నారు.



# మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు



అగ్రనేత రిపోర్టర్ మల్కాజిగిరి: శ్రావణ మాస చివరి మంగళవారం సంధర్బంగా మల్కాజిగిరి శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు వారి సతీమణి మర్రి మమతా రెడ్డి గారు, ఈ సంధర్బంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ శ్రావణ మాసంలో భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తున్న ప్రతి ఒక్కరికీ అమ్మవారి , అశీసులుంటాయని, శ్రీ కన్యకా పరమేశ్వరీ ఆలయ నిర్వాహకులు చాలా గొప్పగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉ ందని, నిర్వాహకులు కోరిన ప్రకారం తాను కూడా తనవంతు భాద్యతగా అమ్మవారి ఆలయ తలుపుల ఏర్పాటుకు ఒక్క కిలో వెండిని బహుకరిస్తానని అన్నారు. పూజ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఎమ్మెల్యే గారు అరుంధతీ హాస్పిటల్ ద్వారా అందిస్తున్న ఉచిత వైద్య సేవలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతున్నాయని ఎమ్మెల్యే గారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాజీ కార్పొరేటర్లు నిరుగొండ జగదీష్ గౌడ్ నిరుగొండా మంజుల గౌడ్ తదితరులున్నారు

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8,S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.co